

# మహోజ్వల జీవితం కోసం శ్రావణ మాసంలో- మణిద్వీపంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

## శ్రీ కృష్ణ జన్మాష్టమి

## 3 రోజుల పండుగ వేడుకలు

**మొదటి రోజు:** శ్రీ కృష్ణ జన్మాష్ట వేడుకల ప్రారంభ దినము

**రెండవ రోజు:** శ్రీ రోహిణి నక్షత్ర, అష్టమీ యుక్త శ్రీ కృష్ణ జన్మాష్టమీ వేడుకల పూజా దినము.

**మూడవ రోజు:** రోహిణి నక్షత్ర యుక్త ప్రత్యేక పూజలతో కూడిన శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వ దినము.

2021 సం. శ్రావణ మాసంలో ఆగష్టు, 3 రోజుల పాటు మహా వైభవోపేతంగ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగబోవుచున్నవి.

**1. 29 వ తేది రాత్రి - 8.17 ని. అష్టమి ప్రారంభమవుతుంది.** ఈ రోజు రాత్రికి ఈ తిధి లో శ్రీ కృష్ణ పూజ ప్రథమ దినము. ఈ గోకులాష్టమి వ్రతం, చాలా ఉజ్జ్వల జీవితం; గొప్ప ఆనందం, శక్తీ ప్రసాదించబడుతాయి. 30 వ తేది ‘రోహిణి’ నక్షత్రం పూర్తిగ ఉంటుంది. కనుక, మొదటి దినం, అష్టమి నక్షత్రం, ఆనందమును, సర్వ అభీష్టములు సిద్ధిని, బుద్ధిని ప్రసాదిస్తుంది. కనుక, ఈ దినము, గోమాత శ్రీ సురభి దేవి యొక్క, క్షీరంతో, 108 దక్షిణా వర్తన శంఖాలతో శ్రీ కృష్ణునికి

1. క్షీరాభిషేకం 2. గంగా అభిషేకము 3. ఆమ్ర ఫల రసాభిషేకము

4. గంగ, యమున, నర్మద, గోదావరి, కృష్ణ నది ఈ పంచ నదీ జలాలు, వేద మంత్రాలతో శక్తి వంతం చేసి, ఈ వేద మంత్ర యుక్త మైన నదీ జలాలతో పవిత్రాభిషేకం జరుగుతుంది. ఈ పూజా విధానం సనాతన ధర్మమునకు అనుగుణ్యంగా, షోడశ ఉపచార పూజలు

I రోజు పూజలు – ఉదయం – 5 గం.

1. సుప్రభాత సేవ: శ్రీ కృష్ణ దేవుని ప్రభాత లఘు పూజ. బాల భోగ్, మంగళ హారతి

2. ఉ.- శ్రీ బృందావన బాల కృష్ణునికి, అభిషేకం, అలంకారం, తులసీ దళాలతో శ్రీ కృష్ణ శత నామార్చన ధూప్ దీప్ ఫలములు, పాలు, వెన్న, పెరుగు, పాలతో చేసిన మధుర పదార్థాలు, మీగడ, బాసుంది నైవేద్యానంతరం హారతి సేవలు.

3. ఉ. 10 గం. శ్రీ రాధే కృష్ణ మహా మూల మంత్ర యజ్ఞం, పూర్ణాహుతి, మహా హారతి- మధ్యాహ్నం 1 గం. సమాప్తి.

4. మద్యాహ్నం, శ్రీ గోవిందునికి రాజ భోగ్ నైవేద్యములు, హారతి

5. సాయంకాలం 5 గం. శ్రీ రాధా రాణికి, శ్రీ కృష్ణ దేవులకు లఘు నైవేద్యం 15 ని. రాధా రాణి కి, శ్రీ కృష్ణ దేవ్ కి విశ్రాంతి.

6. 5.30 - సాల గ్రామాలకు శ్రీ తులసీ పూజ.

7. పూజానంతరము, శ్రీ రాధే, గోవింద నారాయణులకు మహా భోగ్ నైవేద్యము. అనేక రకాల ప్రసాదముల సమర్పణము.

2 వ రోజు . 30 వ తేది ఆగష్టు 2021 సం. జన్మాష్టమి రోహిణి నక్షత్రం పూర్తిగ జన్మాష్టమి

శ్లో: సాక్షాత్ శ్రీ కల్ప వృక్ష స్వరూపాయై ప్రదాత్రై సర్వ సంపదాం|

శ్రీ దాయై, ధన దాయై, ప్రదాత్రై| సర్వ సంపదాం||

అనగా ఎవరు ఈ దినం శ్రీకృష్ణుని పూజింతురో, వారు పుణ్యవంతులు, కీర్తిమంతులు, ధనవంతులు, సర్వ యజ్ఞాలు చేసినవారు అవుచున్నారు. ఈ దినం శ్రీ కృష్ణ స్మరణం వలన 1008 శ్రీ కృష్ణ మంత్రం జపించినచో సర్వ తీర్థాలలో స్నానం చేసిన వారు అవుతారు. శరీరం విడిచిన పిదప, శ్రీ కృష్ణ లోకంలో శాశ్వతంగా స్థిర నివాసం ఉందురు.

1. జన్మాష్టమి: సుప్రభాత సేవ, ప్రభాత లఘు పూజ, బాల భోగ్ నివేదన, మంగళ హారతి ఉ. 5 గం. కి.

2. 5.30 to 6.30: శ్రీ బృందావన బాల గోవింద్ రాధే కి అభిషేకం, శింగార్, తులసీదళములతో శ్రీ కృష్ణ శత నామార్చన, (16 రకముల సుగంధ ద్రవ్యాల ధూప్) 16 ఆవు నేతి దీపాల హారతి. అనేక ఫలాలు, మధుర పదార్థాలు, పాలు, వెన్న, మీగడ, పెరుగు, బాసుంది, లడ్డు, నివేదనలు అనతరము, హారతి సేవలు.

ఉదయం – 10.గం. శ్రీ కృష్ణ గోవిందుని యజ్ఞం,రాధేక్రిష్ణ మహా మూల మంత్రం తో హోమం ఈ మూల మంత్రం తో ఈ దినం శ్రీ రాధే క్రిష్ణ యజ్ఞం చేసినచో, వారి పట్ల శ్రీ కృష్ణ దేవులు మిక్కిలి ప్రసన్నులై వారికి మోక్షం ప్రసాదింతురు. వారు చిర కాలం శ్రీ కృష్ణ లోకంలో నివశింతురు.

మద్యాహ్నం, మహారాజ భోగ్, నైవేద్యములు

5. సాయంకాలం 5 గం. శ్రీ రాధే క్రిష్ణులకు సాయంకాల ఫలహారం (15 ని. అనంతరం విశ్రాంతి)

6. సా. 6 గం. శ్రీ కృష్ణ సాలగ్రామాలకు, శ్రీ తులసి పూజ

7. పూజానంతరము, మహా భోగ్ నైవేద్యము

1. గోక్షీరము
2. గో దధి (పెరుగు)
3. గో వెన్న
4. గో క్షీర పాయసం
5. నువ్వుల ఉండలు
6. స్వీట్లు, 54 రకాలు
7. పంచ ఫలాలు
8. గారెలు, పచ్చి టెంకాయలు
9. పులిహోర
10. శుద్ధాన్నం, దాల్
11. లెమన్ రైస్
12. బాసుంది
13. కారము గల అనేక రకాల ఫల హారాలు
14. బాదం పాలు

జన్మాష్టమి నాడు, తలస్నానం చేయాలి. భారత దేశంలో ఈ దినం శ్రీ కృష్ణుని కోసం చాలా మంది, ఉపవాసం ఉంటారు.

శ్రీ రాధే గోవిందుని, 16 సార్లు ప్రదక్షిణాలు చేసి, శ్రీ స్వామి వారిని, తులసి తో అర్చన చేసుకొని, మధ్యాహ్నం భోంచేయ్యకుండా పాలు, పండ్లు,తీసుకొని స్వామి వారి మంత్ర జపం ఎంత వీలయితే అంతగా ఎక్కువ జపం చేసుకోవాలి. సాయంకాలం, ఒక రాగి పాత్ర తీసుకొని అందులో, 5 బిల్వ దళములు, 5 తులసీ దళములు వేసి, శ్రీ రాధే గోవిందుని మధ్యలో

ఉంచి, 9 ప్రదక్షిణలు చేసి, ఆ అదే రాగి ట్రే లోని నీటిలో, బాల్కనీ లో కి వెళ్లి, ఆ నీటిలో చంద్రుని చూడండి. ఇలా చేస్తే, మీ జీవితం చాలా ఉజ్వలంగా మారిపోతుంది.

**2 వ రోజు రాత్రి – శ్రీ రాధే గోవిందునికి బంగారు కమలాలతో ప్రత్యేకమైన అర్చన.**

జరుగుతుంది. ఈ అర్చన చాలా అరుదుగా జరిగేది. దీనిని ఎవరు చేయుదురో వారు

శాశ్వతంగ శ్రీ రాధా కృష్ణులతో గో లోక బృందావనములో నివసించే భాగ్యమును పొందగలరు. బంగారు కమలాలతో అర్చన శ్రీ రాధే రాణికి, శ్రీ కృష్ణ భగవాన్ కి, పరమ ప్రియమైన పూజ.

జన్మాష్టమి నాడు, 57 రకాల మధుర ఆహారాలు, నైవేద్యం చేయబడును. శ్రీ వల్లభాచార్య మధురాష్టకం పఠించబడును. రాత్రికి, శ్రీ కృష్ణ దేవుల వారికి ఊయల సేవ జరుగుతుంది.

అనేక సేవలు, అనంతరం, వైభవోపేతమైన మహా మంగళ హారతులు అనేకములు 2 గం. జరుగును.

వేద మంత్ర పుష్ప పఠనము

పిదప, ఏకాంత సేవ – శయనోత్సవము జరుగును.

**3 వ రోజు పూజలు – 31st Aug 2021,మంగళ వారము- స్వామి వారికి అత్యంత ప్రత్యేకంగా పై సేవలు.**

అన్నీ ముందు రెండు రోజుల వలెనే, యజ్ఞములతో సహా **అన్నీ సేవలు, పూజలు** జరుగును. as it is గ పై పూజలన్నీ జరుగును.

3 వ రోజు పుష్పాలతో – తులసి తో విశేష అర్చనలు జరుగును.

3 వ రోజు వెండి కమలాల తో, ముత్యాల తో, విశేషంగా, శ్రీ రాధే క్రిష్ణులకు అర్చనలు జరుగును.

శ్రీ కృష్ణ చరణాలు – ముక్తి సోపానాలు.

సాల గ్రామ రూపంలో ప్రత్యక్షంగా ఉన్న శ్రీ కృష్ణ చరణాలు దర్శనం, కోటి కోటి జన్మల పుణ్యం వల్ల గానీ లభించదు.

శ్రీ కృష్ణ చరణాలు ముక్తికి సోపానాలు, అటువంటి మోక్ష ప్రద సాలగ్రామాలను ఈ దినం పూజించుట ఈ ఉదయం, రోహిణి నక్షత్రం ఉన్నది కనుక, శ్రీ కృష్ణ పూజ, అనంత ఫలితం ప్రసాదిస్తుంది.

భగవంతుని పూజలో – పుష్పాలదే అగ్రస్థానం. ఎన్నో పూజా ద్రవ్యాలున్నా – పువ్వులకే ఎందుకంత ప్రాముఖ్యత?

శ్లో|    పుష్ప మాతే వసేద్ బ్రహ్మా| పుష్ప మధ్యేచ కేశవః

పుష్పాగ్రేచ మహాదేవః, సర్వ దేవాః స్థితాదతే||

తా|  పుష్పాల మొదట్లో బ్రహ్మా, పుష్ప మధ్యంలో విష్ణువు, పుష్పం కొనలో మహాదేవుడు, ఉంటారు. దళములలో, సమస్త దేవతలుంటారు. అని పై శ్లోకం చెప్తుంది. అంతే కాదు,

శ్లో|    పరం జ్యోతిః పుష్ప గజం పుష్పైనైవ ప్రసీదత,

త్రి వర్గ సాధనం పుష్పం పుష్టి శ్రీ స్వర్గ మోక్షదమ్|

పువ్వులలో ఉన్న పరబ్రహ్మా, పువ్వుల పూజతోనే మిక్కిలి ప్రసన్నుడగును. కనుక పుష్ప త్రివర్గా సాధనము, అనగా సంపదలు మోక్షమే ప్రసాదిస్తుంది.

పుష్పాలతో దేవతలు ప్రసన్నులవుతారు. ఎందుకంటే, దేవతలు పుష్పాలలో నివసిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే, పుష్పాలతో చైతన్యం ఉంది. శ్రీ విష్ణువును, శ్రీ కృష్ణుని, వినాయకుని దుర్గా దేవిని రక రకాల పుష్పాల తో పూజించవచ్చు.

1. శ్రీ కృష్ణుని – అనేక పుష్పాలతో పూజిస్తే, **10 అశ్వ మేధ యాగాలు చేసిన ఫలము, కల్గుతుంది.**

2. ఎవరు శ్రీ కృష్ణుని – బంగారు కమలాల తో పూజిస్తారో వారికి, శ్రీ కృష్ణ లోక ప్రాప్తి కలుగుతుంది.

3. **అశోక, మందారం, గులాబి, తులసీ, తామర, జాజి,సంపెంగ, పొన్న, ఎర్ర కలువలు, తెల్ల తామరలు, కనకాంబరాలు, సంపెంగలు బిల్వ, పొగడ** : ఈ పూలలో ఏవి శ్రీ కృష్ణ పరమాత్మ కు సమర్పించినా ఆనందం తో స్వీకరిస్తాడు. వారి కర్మలు కరిగించి అభీష్టప్రదములు అనుగ్రహించును. green గ ఫ్రెష్ వి అనగా, పచ్చి దర్భలతో, శ్రీ కృష్ణుని పూజించిన – కుబేర

సమాన సంపదలు కల్గును. తామర పువ్వులతో – పూజించిన – మోక్షము కల్గును. శ్రావణ మాసమంతా ఒంటి పూట భోజనం చేసి, తులసి తో గానీ, తెల్లని పుష్పాలతో పూజించిన శరీరం విడిచిన వారిని ఆ విమానం వచ్చి వారిని తీసుకొని వైకుంఠమునకు చేర్చును. శ్రావణ మాసంలో, ఒంటి పూట ఆహారం తీసుకొని, ఈ నెల రోజులు జాజి పూలతో పూజించిన – శ్రీ కృష్ణ పాదం దర్శనం కల్గుతుంది.

పుష్పాలు దైవానికి, సమర్పిస్తున్నప్పుడు పువ్వు బోర్లా పడకూడదు. అలా పుష్పాలు వేసిన వారికి దుఃఖాలు కలుగుతాయి. దోసిలి నిండా పుష్పాలు చల్లేప్పుడు అలా పడినా దోషం కాదు కానీ, అష్టోత్తరం, సహస్ర నామాలు,ఇలా పూజలు చేసేపుడు, పువ్వులు నెమ్మదిగా పాదాల పక్కే పడి పోకుండా సమర్పించాలి. ఇలా అనేక  రకాల పూలతో శ్రీ రాధే గోవిందులను పూజిద్దాం రండి. ఈ పవిత్ర పూజా కార్య క్రమములలో 3 రోజులు పాల్గొనుటకు, భక్తులకు సదావకాశము కల్పింపబడినది. శ్రీ కృష్ణ రాధే రాణి ని సేవించి ధన్యులు అగుదురు గాక. “జై రాధే రాధే, జై జై రాధే”

3 రోజుల వైభవోపేతమైన పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు,అఖండ హారతులు, నైవేద్యాలు వేద మంత్రాల ఘోషలు, శ్రీ రాధే రాణి శ్రీ కృష్ణ గోవింద జన్మాష్టమి మహా పర్వ దిన వేడుకలు.